


# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229









ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 32 ఎడిటర్ : పొలగోని రాజేష్ గురువారం 24 ఏప్రిల్ -2025 పేజీలు : 8 వెల : 4-00


## ఉగ్రవాదులను ఊరికే వదలం

### తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
### ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు.

3

### బీఆర్ఎస్ రజతత్సవ సభలో
## కేసీఆర్ ప్రసంగంపై ఉత్కంఠ

-పెద్దాయన ప్రసంగం ఎలా ఉండబోతోంది?
-కాంగ్రెస్ పాలనపై ఏం మాట్లాడబోతున్నారు?
-సిల్వర్ జూబ్లితో శ్రేణుల్లో కొత్త జోష్ రాబోతుందా?
-రజతోత్సవ సభలో కేసీఆర్ కమ్ బ్యాక్ ఇస్తారా?




సాయి సూర్య- తెలంగాణ బ్యూరో: సభలు నిర్వహించడంలో ఆ పార్టీకి తిరుగులేదు. ఆయన చేసే ప్రసంగాలకు ఆకర్షితులవ్వని జనం లేరు. ప్లేస్ ఏదైనా...ఒక్క సారి పెద్దాయన స్వరం మొదలైందంటే చాలు...ప్రత్యర్థులకు గుబులే. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు, అస్సాం నుంచి కచ్ వరకు అన్ని విషయాలపై అనర్గలంగా మాట్లాడగలరు. తన మాటతోనే తెలంగాణ ఉద్యమాన్ని పరుగులు పెట్టించారు. కోట్లాది మంది తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన కేసీఆర్... ప్రసంగం కోసం యావత్ తెలంగాణ సమాజం ఎదురు చూస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక అప్‌డేట్

### రాష్ట్ర పరిశీలకుల సమావేశంలో దిశానిర్దేశం



సాయి సూర్య- తెలంగాణ బ్యూరో: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం చర్యలు ప్రారంభించింది. ఈ 5ఏళ్లే కాదు రానున్న మరో 5ఏళ్లు అధికారంలో ఉండేందుకు వ్యూహాలను ఇప్పటి నుంచే సిద్ధం చేస్తోంది. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామీణ స్థాయిలో కేడర్ మరింత బలంగా ఉండేలా, పార్టీ పటిష్టత కోసం ప్లాన్ చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్ గాంధీ భవన్ లో కీలక సమావేశం నిర్వహించి...పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.



## ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

6

### జనతా గ్యారేజ్‌లా
## తెలంగాణ భవన్

బాధితులకు అండగా గులాబీ జెండా
రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్
కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి

3



వరంగల్,ఏప్రిల్ 23
తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు

## కాశ్మీర్ నరమేధంపై సుప్రీం ఆగ్రహం

ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొన్న ధర్మాసనం
మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి



న్యూఢిల్లీ,ఏప్రిల్ 23
పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.

3



## మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ

### -జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ ఇచ్చినట్లు సమాచారం

హైదరాబాద్,ఏప్రిల్ 23 : గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

## అందరి ఆమోదంతోనే భూభారతి

### -భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు
### -భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

సూర్యాపేట,ఏప్రిల్ 23 : భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థంకోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదన్నారు.

6



# సంపాదకీయం

## నాటి పాలకుల పాపమే నేటి కాశ్మీర్ హింస !

బుధవారం 23-4-2025

దేశ విభజన తెచ్చి పెట్టిన చిచ్చు ఇంకా రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మత ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేసిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు సమాధానం చెప్పడం లేదు. ఆనాడు దేశాన్ని విభజించకుండా మహాత్ముడు కూడా అడ్డుకోలేక పోయాడు. కేవలం నెహ్రూకు ప్రధాని పదవి కావాలన్న పట్టుదలతో దేశం ముక్కలైనా ఫర్వాలేదన్న రీతిలో ఆనాడు వ్యవహరించారు. దాని ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నారు. సరిగ్గా దేశ విభజన జరగక పోడం, కాశ్మీర్ విషయంలో నాన్చివేత ధోరణి, 370 అధికరణ, యుద్దాల్లో ఓడిన పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం లాంటివన్నీ ఇవాళ మనకు గుదిబండగా మారాయి. ఆనాడే పటిష్టమైన విధానాలు అవలంబించి, ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుని, పక్కాగా విభజన ఒప్పందాలు చేసుకుని ఉంటే ఇవాళ పాక్ తీవ్రవాదం నుంచి ముప్పును ఎదుర్కొని ఉండేవారం కాదు. ఆనాటి పాలకులు దూరదృష్టి లోపం కారణంగా దేశం ఇవాళ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఇకపోతే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయితే స్వాగతించాల్సిన కాంగ్రెస్ ఇతర పార్టీలు, ఎంఐఎం వంటి మతఛాందస పార్టీలు సంకుచిత రాజకీయాలు ప్రదర్శించాయి. ఇప్పటికీ ప్రదర్శిస్తున్నాయి. లక్షలాది మంది కాశ్మీరీ పండిట్లను ఊచకోత కోసినా, మతమార్పిళ్లు చేసినా పట్టించుకోని కాంగ్రెస్ తదితర పార్టీలు ఆర్టికల్ 370 గురించి చేసిన ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్నాయి. ఈ విషయంలో ఉగ్రవాదులకు అండ దక్కుతుందంటే అది మన పార్టీలు అవలంబిస్తున్న రాజకీయ వైఖరి అని చెప్పక తప్పదు. తాజాగా కాశ్మీర్‌లో నరమేథం అన్నది కేవలం... ఉగ్రదాడిగా చూడరాదు. పనిగట్టుకుని హిందువులే లక్ష్యంగా చేసిన దాడి. ఇది ముస్లిం ఉగ్రవాదుల పనే అయినా...ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం దీనిని ఖండించాలి. ఇలాంటి మతఛాందసాన్ని ఒప్పుకోబోమని ఉగ్రవాదులకు సందేశం ఇవ్వాలి. అలా చేయకుంటే వారి నిజాయితీ లేనివారుగా గుర్తించాలి. ముందుగా మనదేశంలో ఉన్న ముస్లిం పార్టీలు, ఎంఐఎం లాంటి పార్టీలు ఇందుకు బహిరంగా ప్రకటనలు చేసి ఉగ్రవాదుల దుశ్చర్యలను నిలదీయాలి. నిరసించాలి. పాలకపక్షంగా ఉన్న ఫరూక్ అబ్దుల్లా పార్టీ, మెహబూబా ముఫ్తీ పార్టీలు కూడా అసవరమైన నిరసన ప్రదర్శనలు చేయాలి. పాక్ తీరును ఎండగట్టాలి. కానీ పాక్ పాటపాడే వీరు అలా చేస్తారని అనుకోవడం భ్రమే అవుతుంది. కశ్మీర్ భూమిపై మరోసారి భారతీయుల ముఖ్యంగా హిందువలను లక్ష్యంగా చేసుకుని చేసిన దాడిని ఏ మాత్రం క్షమించరాని నేరంగా చూడాలి. కాశ్మీర్‌లోనే కాదు..దేశంలో ఉగ్రవాదుల చర్యలను ఉపేక్షించరాదు. శాంతి వచనాలు పలకుతూ పోతే వారికి బుద్ధి రాదు. సెలవుల్లో ఆహ్లాదంగా గడుపుదామని పహల్గామ్ సందర్శించ డానికి వెళ్లిన పర్యాటకులు లక్ష్యంగా ముష్కర మూక జరిపిన దాడిని ఒక్క ఖండనతో వదిలిపెట్టరాదు. కొత్తగా పెళ్లయిన జంటలు ఆనందంగా కాలక్షేపం చేద్దామని వెళితే భర్త కాటికి చేరగా భార్య గూడు చెదరి కన్నీరు మున్నీరయ్యింది. ఇప్పటివరకు కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా దీనిని పరిగణిస్తున్నారు. ఇందులో 28 మంది మరణించిన తీరు ఉగ్రవాదుల రాక్షస కాండకు నిదర్శనంగా చూడాలి. కాందహార్ విమానం హైజాక్ చేసినప్పుడు కూడా ఇలాగే ఉగ్రమూకలు ఎందరినో పొట్టన పెట్టుకున్నారు. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని స్పష్టమయ్యింది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది వారికోసం గాలిస్తున్నారు. అయితే.. ఇప్పుడు ఈ దాడి వెనక పాకిస్థాన్ హస్తం ఉందన్నదానికి అనుమానాలు అక్కర్లేదు. మనదేశంలో ఏ దాడి జరిగినా దాని మూలాలు అక్కడే ఉంటున్నాయి. ఇటీవల దాయాది దేశంపాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు- కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందంటూ చేసిన వ్యాఖ్యలు ఏ రకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపించేదిగా ఉంది. నిజానికి భారత్‌లో వీరంతా ఎక్కడి వారు...ఎందుకు హిందువులతో పోరాడారు అన్న చరిత్ర కూడా చెప్పివుంటే బాగుండేది. ఓ రకంగా భారత్‌లో ఉగ్రదాడికి ఆర్మీ చీఫ్ మునీర్ వ్యాఖ్యలు ఊపిరి పోశాయని చెప్పాలి. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. నిజానికి కాశ్మీర్ చరిత్ర,భారతదేశ చరిత్ర తెలియని మూర్ఖుడుగా అతడిని గుర్తించాలి. మొత్తంగా పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు చేసిన వారంలోపే దాడి జరిగిందన్నది గుర్తించాలి. దీంతో పాకిస్థాన్ సైన్యం, పాక్ ప్రభుత్వంపై కూడా అనుమానాలు బలపడుతున్నాయి. ఈ దాడికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిందిస్తూ భారతదేశం వైపు నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక వ్యాఖ్య వెలువడ నప్పటికీ.. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ముందుగానే స్పందించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు భారత ప్రభుత్వం లేదా భారత సైన్యం ఈ దాడిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ.. ఈ ఉగ్రదాడితో పాకిస్థాన్ కు ఎటువంటి సంబంధం లేదు. ఇదంతా ఆదేశంలో పుట్టిందే. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉద్యమాలు, విప్లవాలు జరుగుతున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు.. డజన్ల కొద్దీ ఉద్యమాలు జరుగుతున్నాయి. నాగాలాండ్ నుంచి కాశ్మీర్ వరకు, దక్షిణాన ఛత్తీస్‌గఢ్, మణిపూర్ లాంటి ప్రదేశాలన్నింటిలోనూ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వరుస ఘటనలు చూస్తుంటే పాకిస్థాన్‌పైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఈ నరమేధంతో మనం మరింత అప్రమత్తం కావాలి. ఉగ్రవాదుల ఏరివేతలో మరితం కఠినంగా ఉండాలి. బుజ్జగింపు రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు నిలదీయాలి. కాశ్మీర్ 370 ఆర్టికల్ గురించి మాట్లాడే కాంగ్రెస్, ఎంఐఎం , అబ్దుల్లా పార్టీలను ఎండగట్టాలి. ప్రజలు ఒక్కటిగా నిలబడి బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాలి.

## అరుదైన వ్యక్తిత్వం పోప్ ఫ్రాన్సిస్ సొంతం

### ప్రపంచ శాంతి కోసం తపించిన మానవతావాది

రోమ్,ఏప్రిల్23 :

మానవతావాదిగా పోప్ ఫ్రాన్సిస్‌ది సమకాలీన ప్రపంచంపై చెరగని ముద్ర వేశారు. వాటికన్ సిటీలో ఉండే మతపెద్దలు ఎప్పుడూ ప్రపంచశాంతిని కోరుకునే వారే. మత ఛాందసం ఎక్కడా వారు తమ ఛాయలకు రానీయరు. తాము ఫలానా మతానికి పెద్దలమైనా..సర్వమానవాళిని కోరుకునే వారుగానే నిలిచారు. ఈ క్రమంలో మరో అడుగు ముందుకు వేసి ప్రపంచ శాంతితో పాటు, ప్రజల పక్షాన నిలిచిన పోప్‌గా ఫ్రాన్సిస్ పేరు గడించారు. కేవలం మాటలకే కాకుండా ప్రపంచ శాంతి కోసం తనవంతుగా ప్రయత్నం చేశారు. అందుకే పోప్ ఫ్రాన్సిస్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ విశ్వవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే మరణించిన పోప్ ఫ్రాన్సిస్ అత్యంత సామాన్య జీవితం నుంచి వచ్చి పోప్ స్థాయికి ఎదిగారు. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ వలస వచ్చిన ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన జార్జ్ మారియో బెర్గోగ్లియో నైట్‌క్లబ్ బౌన్సర్‌గా జీవితాన్ని ప్రారంభించారు. సొసైటీ ఆఫ్ జీసస్‌లో చేరి కాథలిక్ ప్రీస్ట్ నుంచి అత్యున్నత పోప్ పదవిని చేపట్టడానికి పేదల పట్ల కరుణ, దయ, వినమ్రతే ప్రధాన కారణం. అర్జెంటీనా నుంచి తొలుత బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా చరిత్రకెక్కిన ఆయన తన పేరును పేదల కోసం పాటుపడిన సెయింట్ ఫ్రాన్సిస్‌లోని ఫ్రాన్సిస్‌గా మార్చుకోవడం మానవత్వానికే తన ప్రాధాన్యత అని చాటిచెప్పారు. విలాసవంతమైన రాజభవనాల్లో, అడుగడుగునా హంగు ఆర్భాటాలతో జీవించే మత పెద్దలందరికీ ఫ్రాన్సిస్ భిన్నం. జీవితాంతం నిరాడంబరతను చాటిచెప్పడమే గాకుండా ఆచరించి చూపాడు. వృద్ధులు, ఖైదీల కాళ్లు కడిగి ముద్దుపెట్టుకోవడం అణగారిన వర్గాలకు సన్నిహితంగా, అండగా ఉండాలనే తపనను గుర్తు చేస్తుంది. వాటికన్‌లో తన తొలి ఈస్టర్‌కు ముందుగా ఇటలీ ద్వీపకల్పమైన లాంపెడుసాను ఎంపిక చేసుకోవడమే కాదు... 88వ ఏట... తీవ్ర అస్వస్థతతో ఉన్నా, తన మరణానికి ముందురోజున ఈస్టర్ నాడూ సామాన్యులను కలుసుకోవడం ఆయన విశిష్టత. యూరప్



చేరుకునేందుకు వేలాదిమంది శరణార్థులు ప్రవేశించే లాంపెడుసాను ఎంచుకోవడం ప్రపంచీకరణ పేదల పట్ల చూపే ఉదాశీనతకు నిరసన. ప్రమాదకరంగా సముద్ర ప్రయాణాలు చేస్తూ మరణిస్తుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల వల్ల పేద దేశాలకు జరుగుతున్న అన్యాయానికి ధనిక దేశాలదే బాధ్యత అని కుండబద్దలు కొట్టి పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా బయటకు రావడాన్ని నిరసించిన తీరు ఆయనలోని మానవతావాదిని గుర్తు చేస్తుంది. అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన తొలి పోప్ కూడా ఫ్రాన్సిసే. భూమిని, ప్రకృతిని, వాతావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రపంచంలోని అత్యంత ధనిక దేశానిదేనని నిస్సంకోచంగా చెప్పారు. మెక్సికోకు వ్యతిరేకంగా సరిహద్దు గోడను ట్రంప్ తన తొలి విడత పదవీ కాలంలో నిర్మించడం క్రైస్తవ విరుద్ధమైన చర్య అంటూ ఖండించారు. ఇటీవల శరణార్థులను అమానవీయంగా సంకెళ్లు వేసి తరలించడంపైనా గళమెత్తారు. ప్రపంచ దేశాల మధ్య సయోధ్య, ప్రేమ, సత్సంబంధాల పెంపులోనూ ఆయన ముద్ర ఉంది. అమెరికా, క్యూబాల మధ్య చారిత్రక సయోధ్యకు, కొలంబియాలో శాంతికి తన వంతు ప్రయత్నాలు చేశారు. మత బోధకులు పిల్లల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడటంపై సమాజానికి క్షమాపణ చెబుతూనే... వారి పట్ల, అవినీతికి పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకత. మరణ శిక్షను, పచ్చి మితవాద భావజాలాన్ని నిరసించారు. యుద్ధాలను మానవతకు ఓటమిగా నిర్వచించడంతోపాటు- మూడో ప్రపంచయుద్ధం తప్పదంటూ హెచ్చరించారు. యుద్ధాలు, అరాచకాల వల్ల కాందిశీకులుగా మారిన వారికి కాథలిక్ సంస్థల ద్వారా సహాయాన్ని అందించే పక్రియను చేపట్టారు. ఇజ్రాయిల్, పాలస్తీనా, ఉక్రెయిన్ తదితర దేశాల అత్యున్నత స్థాయి బృందాలతో మాట్లాడి, యుద్ధాలను ఆపివేయాలంటూ శాంతి సందేశాన్నిచ్చారు. రోమన్ కాథలిక్‌లలో ఉన్నత స్థానాల్లో పురుషులకే స్థానం కల్పించే సాంప్రదాయానికి స్వస్తి పలికి, అనేక మంది మహిళలకు ఉన్నత స్థానాలిచ్చారు. పోప్‌గా లభించే అధికారాన్ని అనుభవించడం కన్నా, సామాన్య ప్రజల కష్టసుఖాలు తనవిగా భావించి, సమాజానికి మేలు చేయాలని భావించిన ఆయన కాథలిక్ సమాజానికే కాదు, మత పెద్దలందరికీ ఆదర్శనీయంగా నిలిచారు. తన 88వ ఏట మరణించినా, ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉండిపోతారు.

## లష్కరే తోయిబాకు కొత్త ముసుగు

**ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏర్పాటు వెనక పాక్ హస్తం**

**తాజా దాడితో మరోమారు టిఆర్ఎఫ్ దుశ్చర్య**

శ్రీనగర్,ఏప్రిల్23

పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రదాడి చేసి పర్యాటకులను పొట్టనబెట్టుకున్న 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' కొత్తగా ఏర్పాటైందే. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఈ సంస్థ ఏర్పడింది. తొలుత ఆన్‌లైన్‌లో ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేది. ఆ తరువాత 6 నెలల్లోగా లష్కరే తోయిబా వంటి పలు ఉగ్ర సంస్థల సభ్యులను తీసుకుని భౌతిక గ్రూపుగా ఏర్పాటైంది. దీని వెనుక పాకిస్థాన్ హస్తం ఉంది. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐనే టీఆర్ఎఫ్‌ను సృష్టించిందని నిఘా వర్గాల సమాచారం. లష్కరే తోయిబా నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించడానికి ఈ టీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేయించినట్లు చెబుతున్నారు. లష్కరే తోయిబా ఉగ్ర కార్యకలాపాల కారణంగా 2018లో నిషేధిత దేశాల జాబితాలో పాకిస్థాన్‌ను ఆర్థిక చర్యల టాస్క్‌ఫోర్స్ చేర్చింది. దీంతో పాక్ దిద్దుబాటు- చర్యల్లో భాగంగా టీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేయించిందనన్న అనుమానాలు ఉన్నాయి. 2019లో ఏర్పాటైనప్పటి నుంచి టీఆర్ఎఫ్ దాడులకు దిగుతోంది. కశ్మీర్ ప్రాంతంలో ఉనికిని చాటుకోవాలని ప్రయత్నిస్తోంది. దీంతో 2023లో టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థల జాబితాలో భారత్ చేర్చింది. టీఆర్ఎఫ్‌ను సృష్టించింది షేక్ సజ్జాద్ గుల్ అలియాస్ షేక్ సజ్జాద్. అతడు కశ్మీరీ మిలిటెంటు-. శ్రీనగర్‌లో ప్రముఖ జర్నలిస్టు అయిన షుజాత్ బుఖారీ, అతడి భద్రతా సిబ్బంది ఇద్దరిని 2018 జూన్ 14వ తేదీన హతమార్చడానికి కుట్ర పన్నింది సజ్జాదే. ఉగ్ర కార్యకలాపాల కారణంగా ఉపా చట్టం కింద సజ్జాద్‌ను ఉగ్రవాదిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలో అతడు లష్కరే తయ్యిబా కమాండర్‌గా పని చేశాడు. టీఆర్ఎఫ్‌లో పనిచేసే వారిలో సాజిద్ జాట్, సలీం రెహ్మానీ ఉన్నారు. వీరిద్దరూ గతంలో లష్కరేలో పనిచేసిన వారే. అన్ని మతాలకు చెందిన వ్యక్తులను టీఆర్ఎఫ్ లక్ష్యంగా చేసుకుంటుంది. ఆ సంస్థ దాడులు చేసిన వారిలో కశ్మీరీ పండిట్లు, సిక్కులు, హిందువులు, ముస్లింలు ఉన్నారు. 2020 ఏప్రిల్ 1న నియంత్రణ రేఖ వెంబడి కుప్వారాలోని కేరన్ సెక్టార్‌లో నాలుగు రోజులపాటు- ఎదురు కాల్పులు జరిగినప్పుడు తొలిసారిగా టీఆర్ఎఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. అక్టోబరు 30న దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాంలో ముగ్గురు భాజపా కార్యకర్తలను టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు హతమార్చారు. నవంబరు 26న శ్రీనగర్‌కు సమీపంలోని లాయేపోరా ప్రాంతంలో 2 రాష్ట్రీయ రైఫిల్స్‌పై దాడి చేసిన టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు దానిని చిత్రీకరించారు. ఇద్దరు సైనికులకు కాల్చి చంపారు. 2023 ఫిబ్రవరి 26న పుల్వామాలో సంజయ్ శర్మ అనే కశ్మీరీ పండిట్‌ను టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. 2024 అక్టోబరు 20న గండేర్‌బల్‌లోని సోన్‌మార్గ్‌లో ఒక వైద్యుడు, ఆరుగురు వలస కార్మికులను ఉగ్రవాదులు హతమార్చారు. తమ గురించి చర్చించుకోవాలని, తాము బలంగా ఉన్నామని చెప్పుకోవడానికి ఈ ఉగ్రమూక పనిచేస్తోంది. తాజా మారణహోమం కూడా ఇందులో భాగమే.

## చేపల జాతరతో గుబాళింపు

**ఏటా జరుపుకునే పండగలో ఐకమత్యం**

ఏలూరు,ఏప్రిల్23 :

పండగలు,జాతరలు అందరినీ కలిసికట్టుగా ఉంచే సంప్రదాయాలుగా చూడాలి. కలిసుంటే కలదు సుఖం అన్న నానుడి తగ్గట్టుగా .... ఏలూరు ఏజెన్సీలో చేపల జాతర జరిగింది. ఏకంగా 10 గ్రామాలు కలిసి చేపల జాతర జరుపుకున్నారు.. ప్రతీ ఇంట్లోనూ చేపల పులుసు గుభాళింపే..! ఏలూరు ఏజెన్సీలో ప్రజలు ఏడాదికి ఒక్కసారి సమిష్టిగా ఊరి చెరువులో చేపల జాతర నిర్వహిస్తుంటారు. వేసవి కాలంలో చెరువులో చేపలు పెట్టడం జాతరలా ఉంటుంది. పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం నీళ్లలోకి దిగి, చేపలను పట్టి, వాటిని కుప్పలుగా పోసేవాళ్లు. సమానంగా జరిగే పంపకాలు.. ఇదే సమయంలో వినిపించే చలోక్తులు, సరదాగా సాగే దెప్పిపొడుపులు, అన్యాయం జరిగిందంటూ సాగే అలకలు. చిన్నా, పెద్దా , బాబాయ్, పిన్ని, అత్తా మామ అంటూ వినిపించే పలకరింపులు.. మొత్తం ఒక జాతరలా కనిపిస్తుంది. వచ్చిన చేపలన్నిటినీ అంతా సమానంగా పంచుకుని వండుకుని తింటారు. ఆ గ్రామాల్లో ప్రతి ఇంటా చేపల వంటకాలే..! ఈ ఏడాది కూడా అదే వాతావరణంలో కుక్కునూరు మండలం చీరవల్లిలో చేపలను పెట్టారు. ఈ చెరువు పరిసరాల్లో దాదాపు 10 గ్రామాల ప్రజలు నివసిస్తుంటారు. వర్షాకాలంలో నిండుకుండలా ఉండే చెరువులు వేసవిలో నీరు ఇంకిపోయి వెలవెల పోతుంటాయి. అదే సమయంలో గిరిజనులు అక్కడకు చేరుకుని చెరువులో దిగి చేపలను పెడతారు. బచ్చా, శీలావతి, కొరమేను, వాలుగా ఇలా చాలా రకాల చేపలు దొరికాయి. ఇక, వాటిని పంచుకుని ఎవరి వాటా వాళ్లు చేపలను తామర ఆకుల్లో ఉంచుకుని ఇళ్లకు తీసుకువెళ్లారు. ఇక మంచి ఘుమఘుమలాడే చేపల కూర వాసనలతో కుక్కునూరు పరిసర ప్రాంతాలు గత రెండు రోజులుగా గుభాళించాయి..

## క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్

## 52వ పడిలోకి లిటిల్ మాస్టర్



ముంబయి,ఏప్రిల్23 :

భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న సచిన్ టెండూల్కర్ అంటే తెలియని వారు ఉండరు. పిన్న వయసులోనే క్రికెట్లోకి అడుగు పెట్టిన సచిన్ ఎన్నో ఉన్నత శిఖారుల అధిరోహించాడు. భారతరత్నను అందుకున్నాడు. ఇప్పటికీ పిల్లలంతా బ్యాట్ చేతపబడితే సచిన్‌లాగా ఫీలవుతుంటారు. ఈ నెల 24తో 52వ పడిలోకి సచిన్ ప్రవేశించబోతున్నాడు. క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించి తన పేరుపై లెక్కలేనని రికార్డులు రాసుకున్న సచిన్ బర్త్ పుట్టిన రోజు అభిమానులకు చాలా ముఖ్యమైన రోజు. భారత క్రికెట్ చరిత్రలో సచిన్ లేకుండా పేజీ లేదు. సచిన్ పుట్టిన రోజు సందర్భంగా అతని గురించి అనేక ఆస్తకర విషయాల్లో కొన్ని ... ఫిబ్రవరి 1988లో సచిన్ టెండూల్కర్-వినోద్ కాంబ్లీ కలిసి 664 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పోటీ క్రికెట్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. ఆ మ్యాచ్‌లో సచిన్ 326 పరుగులతో అజేయంగా నిలిచాడు. నవంబరు 1989లో 16 ఏళ్ల వయసులో సచిన్ కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టాడు. అయితే తరువాత ఏడాది అంటే ఆగస్టు 14, 1990లో ఓల్డ్ మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులో సచిన్ తొలి సెంచరీ నమోదు చేశాడు. 1996 వన్డే ప్రపంచకప్‌లో 523 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 24 ఫిబ్రవరి 2010లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో అజేయంగా 200 పరుగులు చేశాడు. దీంతో వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. అతని రికార్డలకు గాను భారతరత్న కూడా వరించింది.

# కాశ్మీర్ నరమేధంపై క్రికెటర్ల దిగ్భ్రాంతి

## -ఉగ్రమూకలు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23( ):పహల్గాం ఉగ్రదాడిని భారత క్రికెటర్లు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సమయంలోనే ఐక్యంగా కలిసి ఉండాలని.. బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన గురించి తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యా. పర్యటకులపై దాడి అత్యంత దారుణం. బాధిత కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఇలాంటప్పుడే మనమంతా ఐక్యంగా ఉండి, మానవత్వం ప్రదర్శించాలని యువరాజ్ సింగ్ అన్నాడు. ప్రతిసారీ అమాయకులే జీవితాలను కోల్పోతున్నారు. కశ్మీర్‌లో చోటుచేసుకున్న ఘటన హృదయవిదారకంగా ఉంది. కొన్ని రోజుల కిందటే అక్కడ ఉన్నా. ఈ బాధ మరింత ఎక్కువగా ఉందని ఇర్ఫాన్ పఠాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. పహల్గాం దాడి ఘటన తీవ్రంగా బాధించింది. అమాయకమైన పర్యటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధిత కుటుంబాలకు అండగా నిలుద్దాం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దాం అని వీరేంద్ర సెహ్వాగ్‌సంతాపం తెలిపాడు. ఉగ్రదాడి వార్త వినగానే నా హృదయం విరిగిపోయింది. బాధిత కుటు-ంబసభ్యుల గురించే నా ఆలోచన. శాంతి చేకూరాలని ఆశిస్తున్నా. దేశంలో హింసకు తావులేదని కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాల కోసం మనమంతా అండగా నిలుద్దాం. ఎవరైతే ఈ దురాఘాతానికి బాధ్యులో వారు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. తప్పకుండా భారత్ స్ట్రయిక్ అవుతుందని గౌతమ్ గంభీర్ అన్నాడు.

# అకాల వర్షాలతో రైతులపై దెబ్బ

## -భారీగా నష్టపోయిన రైతులు

హైదరాబాద్,ఏప్రిల్23 : ఇటీవలి అకాల వర్షాలు, వడగళ్లు బీభత్సం సృష్టించాయి. ఈవర్షాలు మరోసారి రైతులను నట్టేట ముంచాయి. చేతికొచ్చిన పంటను నేలపాలు చేశాయి. వడగండ్లు, ఈదురుగాలులతో కురిసిన వానలు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకొచ్చిన మక్క, వరి చేన్లు నేలకొరిగి పోగా.. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయి. వాన నీటిలో కొట్టుకు పోయాయి. పక్వానికొచ్చిన మామిడి కాయలన్నీ రాలిపోయాయి. చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట్ జిల్లాలో రైతులు భారీగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు ఆగమవుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు రైతులు. ఇకపోతే పలుచోట్ల సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయాయి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు తోడు నీటి సమస్య కూడా తోడయ్యింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో అధికారులు, నేతు జిల్లాల్లో స్వయంగా పరిశీలించారు. త్వరలోనే పంట నష్టాలన్ని లెక్కకట్టి పరిహారం అందచేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. అకాల వర్షాలతో ఎన్నడూ లేని విదంగా పూర్తి పంట నష్టపోయిన ప్రాంతాల్లో బిఆర్ఎస్ నేతలు ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించారు. రైతులలో భరోసా నింపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. పలు జిల్లాల్లో వాణిజ్య పంటలు నేలకొరిగాయి.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

# ఉగ్రవాదులను ఊరికే వదలం

తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు-ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# సన్న ధాన్యానికి డిమాండ్

## - సేకరణకు భారీగా ఏర్పాట్లు

నిజామాబాద్,ఏప్రిల్23 : ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. ప్రధానంగా సన్న ధాన్యానికి డిమాండ్ ఏటేటా పెరుగుతోంది. దీనికోసం వ్యాపారులుకూడా కొనుగోలుకు సిద్దంగా ఉన్నారు. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల మంత్రి ఉత్తమ్ కూడా కలెక్టర్లు ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గు చూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి కూడా ధాన్యం దిగుబడులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు జిల్లాలో పసుపుకు డిమాండ్ పెరిగింది. ధరలు కూడా పెరగడంతో పసుపు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కాశ్మీర్ నరమేధంపై సుప్రీం ఆగ్రహం

బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు-న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

# బాధిత కుటుంబాలకు ఓదార్పు

## -అండగా ఉంటామన్న అమిత్ షా



శ్రీనగర్,ఏప్రిల్ 23
పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# పోలీస్ కస్టడీకి గోరంట్ల మాధవ్

## -నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

గుంటూరు,ఏప్రిల్ 23
:వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పోలీసుల విచారణ మొదలయ్యింది. పోలీసుల అదుపులో ఉన్న టీడీపీ నేత చేబ్రోలు కిరణ్ పై దాడికి ప్రయత్నించిన ఘటనలో గోరంట్ల మాధవ్ పై కేసు నమోదయ్యింది. ఈ కేసు విచారణలో భాగంగా ఐదు రోజుల పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ నగరంపాలెం పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రెండు రోజులు పోలీసుల కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న గోరంట్ల మాధవ్ ను అక్కడనుంచి గుంటూరుకు తీసుకొచ్చారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం విచారణ కోసం నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. కిరణ్ పై దాడికి ప్రయత్నించిన ఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారించనున్నారు. కిరణ్ పోలీసు వాహనంలో వస్తున్న విషయం ఎవరైనా మాధవ్ కు సమాచారం ఇచ్చారా... కిరణ్ పైదాడి ప్రయత్నం వెనుక ఎవరి ప్రమేయం అయినా ఉందా అన్న కోణంలో పోలీసులు గోరంట్ల మాధవ్ ను విచారించనున్నారు. ఈ రోజు, రేపు గోరంట్ల మాధవ్ ను పోలీసులు విచారించనున్నారు.

# కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

## -వాన్స్ పర్యటనలో ఉండగా ఉగ్రదాడి

## -క్లింటన్ పర్యటన సమయంలోనూ ఇదే తరహా ఘటన

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేందుకే విదేశీ అతిథుల భారత పర్యటనలో ఉండగానే ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండటం.. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత్‌లో పర్యటన కొనసాగుతున్న సమయంలో పహల్గాం దాడి జరగడం గమనార్హం.అయితే, ఇలాంటి ఘటన సుమారు పాతికేళ్ల క్రితం జరిగింది. అంటే, 20 మార్చి 2000వ సంవత్సరంలో అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు సుమారు 36 మందిని చంపేశారు. నాడు సిక్కు కమ్యూనిటీలోని వారే ఉగ్రవాదులకు టార్గెట్ అయ్యారు. వాస్తవానికి అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూ ఢిల్లీ పర్యటనలో ఉండగా.. అప్పుడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు- అందరు భావించారు. కాగా, నాడు ఉగ్రమూకలు భారీ తుపాకులు, రెండు సైనిక వాహనాల్లో ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడి.. ఇంటింటికీ తిరిగి తమను సైనిక సిబ్బందిగా చెప్పుకొని.. తనిఖీల నిమిత్తం పురుషులు అందరు బయటకు రావాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆ తర్వాత వారందరినీ గురుద్వారా దగ్గర ఉంచి కాల్చి చంపేశారు. దీంతో భారత సైన్యమే ఆ పని చేసిందన్నట్లు- అక్కడిని వారిని ఈ ఉగ్రవాదులు నమ్మించేలా నినాదాలు కూడా చేశారు. కానీ, చివరికి దర్యాప్తు సంస్థలు పాక్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేల్చాయి. కాగా, ఇప్పుడు.. పహల్గాంలో ఉగ్ర దాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటు-ంబంతో కలిసి పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఇదే సరైన సమయంగా భావించిన ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వెళ్లి పహల్గామ్‌కు వచ్చిన పర్యటకుల మతంతో పాటు ఐడీలను పరిశీలించి మరీ దాడి చేశారు. హిందువులనే టార్గెట్ గా చేసుకుని చంపేయడం గమనార్హం.

# ఉర్సా భూ కుంభకోణం డైవర్షన్

## అందుకే వైసిపి నేతల అరెస్టులు: మార్గాని

రాజమండ్రి,ఏప్రిల్ 23
:చంద్రబాబు సమయంలోనే కొత్త డిస్టిలరీలకు అనుమతులు వచ్చాయని వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే నాలుగైదు డిస్టిలరీలకు అత్యధికంగా ఆర్డర్లు ఇచ్చేవారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ వ్యవహారంతో సంబంధం లేని ఎంపీ మిథున్ రెడ్డిని ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు చేపడుతూ... స్కామ్ ను గత ప్రభుత్వానికి అంటకట్టడం దారుణమని వ్యాఖ్యానించారు. ఇవి కేవలం చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమేనని మార్గాని భరత్ విమర్శించారు. అయితే, ఉర్సా కంపెనీకి కేటాయించిన భూముల కుంభకోణాన్ని డైవర్ట్ చేయడానికి రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీకి చెందిన ప్రముఖులను ప్రభుత్వం అరెస్టు చేసే ప్రయత్నం చేస్తుందని మాజీ ఎంపీ భరత్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ ఆసుపత్రిల్లో ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్యం జరుగుతుందా అని మార్గని భరత్ అడిగారు.

# డొల్ల కంపెనీలకు వేలకోట్ల భూ పందేరం

**విశాఖలో 99 పైసలకే ఎకరం ఎలా ఇస్తారు**

**తెరపైకి లోకేశ్ బినామీల డొల్ల కంపెనీలు**

**భూ పందేరాలపై విచారణ చేయించాలి**

**వైఎస్సార్‌సీపీ జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి**

అమరావతి,ఏప్రిల్ 23
:విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన భూములను 99 పైసలకే డొల్ల కంపెనీ ఉర్సా క్లస్టర్స్‌కు కేటాయించడం వెనుక మంత్రి నారా లోకేష్, ఆయన బినామీలే సూత్రధారులని వైఎస్సార్‌సీపీ జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ తన సన్నిహితుడు కిలారు రాజేష్ ద్వారా పెద్ద సంఖ్యలో డొల్ల కంపెనీలను సృష్టించి, వాటికి ప్రభుత్వం ద్వారా కారుచౌకగా విలువైన భూములను కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తానని చెబుతున్న చంద్రబాబు ప్రజల సంపదను
దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు దోచిపెడుతోందన్నారు. ఊరు, పేరు లేని ఉర్సా క్లస్టర్స్ అనే సంస్థకు విశాఖలో అత్యంత ఖరీదైన భూమిని కారుచౌకగా కట్టబెట్టింది. గత వారం రోజులుగా దీనిపై రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ డొల్ల కంపెనీ హైదరాబాద్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో రెండు నెలల కిందటే రిజిస్టర్ అయ్యింది. అటువంటి కంపెనీకి 56 ఎకరాల భూమిని కట్టబెడతారనే దానిపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ అవినీతిపై ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నా, దీనిపై రాష్ట్రంలోని ఒక్క మంత్రి కూడా ధైర్యంగా ప్రజల ముందకు వచ్చి వివరణ ఇవ్వలేదన్నారు. ఇద్దరు డైరెక్టర్లు తప్ప ఒక్క ఉద్యోగి కూడా లేని ఈ కంపెనీకి ఎకరం రూ.50 కోట్ల విలవైన భూములు, అంటే దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన భూమిని కేవలం 99 పైసలకే కట్టబెట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇటువంటి సూట్‌కేస్ కంపెనీలను పెద్ద ఎత్తున రిజిస్టర్ చేయించడం, వాటికి కారుచౌకగా ఖరీదైన భూములను కట్టబెట్టించడం చేయిస్తున్నారు. ఇది ఒక ఆర్గనైజ్డ్ స్కామ్. ప్రభుత్వమే బినామీలను ముందు పెట్టి, ఆస్తులను దోచేస్తోందని ఆరోపించారు.
వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే టీసీఎస్ ప్రతినిధులతో చర్చలు జరిగాయి. తరువాత కోవిడ్ కారణంగా టీసీఎస్ ఏపీకి రావడం ఆలస్యం అయ్యింది. 2022లో టీసీఎస్‌కు చెందిన చంద్రశేఖరన్ ఏపీకి వచ్చి ప్రభుత్వ అధికారులతో భేటీ అయ్యారు. తరువాత ఎన్నికలు రావడంతో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. టీ-సీఎస్‌తో ప్రభుత్వ సంప్రదింపులు కొనసాగాయి. టీ-సీఎస్‌కు విశాఖలో 21.16 ఎకరాల భూమిని కేవలం 99 పైసలకే విక్రయిస్తూ కూటమి ప్రభుత్వం ఈనెల 21వ తేదీన జీవో జారీ చేసింది. ఈ భూముల విలువ వేలకోట్ల రూపాయలు ఉంటుంది. కనీసం వాటి మార్కెట్ విలువపై కొంతశాతం తగ్గించి విక్రయించినా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేదని అన్నారు. అలా కాకుండా 99 పైసలకు విక్రయించడం చూస్తే, దేశంలో ఎక్కడైనా ఇలా జరిగిందా అనే అనుమానం కలుగుతోంది. ప్రజాసంపదను ప్రైవేటు- సంస్థలకు ఇచ్చే సమయంలో ప్రోత్సాహకరంగా విధానాలు ఉండాలే తప్ప, పూర్తిగా ఉచితంగా దారాదత్తం చేసేలా ఏ ప్రభుత్వమైనా వ్యవహరిస్తుందా అని ప్రశ్నించారు. ఈ కేటాయింపులను ప్రశ్నిస్తే, పరిశ్రమలను, ఐటీ సంస్థలను అడ్డుకుంటున్నారని మాపైన దుష్ప్రచారం చేస్తున్నారని వెంకట్ రెడ్డి అన్నారు. ఉర్సా ప్రతినిధులు పెందుర్తి విజయ్‌కుమార్, ఆయన కుమారుడు పెందుర్తి కౌశిక్, మరో వ్యక్తి అబ్బూరి సతీష్. వీరు అమెరికాలోని తన సొంత ఇంట్లో ఒక కంపెనీని రిజిస్టర్ చేసుకున్నారు. ఈ కంపెనీని చూపించి ఇటీవల దావోస్‌లో తెలంగాణలో అయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెడతామంటూ ఎంఓయు చేసుకున్నారు. తరువాత ఏపీలో కూడా ఇదే తరహాలో మరో అయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు అంటూ స్కామ్‌ను నడిపించారు. గతంలో ఐఎంజీ భారత్ పేరుతో వేల కోట్ల రూపాయల విలువైన భూములను బిల్లీరావుకు కట్టబెట్టేందుకు చంద్రబాబు ఏరకంగా ప్రయత్నించాడో అందరికీ తెలుసు. ఇప్పుడు లోకేష్ తండ్రిని మించిన తనయుడిగా ఉర్సా సంస్థను తెరమీదికి తీసుకువచ్చారని ఆరోపించారు. డొల్ల కంపెనీలకు విలువైన భూములను దోచిపెడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? వైఎస్సార్‌సీపీ హయాంలో అనేక కంపెనీలను ప్రోత్సహించాం, మీలా ఉచితంగా భూములను ధారాదత్తం చేయలేదన్నారు. .
తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే నాటికి విశాఖలో 161 స్టార్ట్ అప్ ఐటీ- కంపెనీలు ఉంటే, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా 425 కంపెనీలు ఏర్పాటయ్యాయి. తెలుగుదేశం దిగిపోయే నాటికి ఐటీ- ఉద్యోగులు ఏపీలో 27643 మంది ఉంటే వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో 75,551 మందికి పెరిగారు. మేం అడ్డుకునే వారిమే అయితే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కంపెనీలు ఎలా పెరిగాయి, ఉద్యోగులు ఎలా పెరిగారు? ఉర్సా,
లులూ వంటి సంస్థలకు కారుచౌకగా భూములను కట్టబెట్టడం ద్వారా, పెద్ద ఎత్తున లబ్ధి పొందాలని చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి విధానాలను ఖచ్చితంగా ప్రశ్నించి తీరుతాం అని అన్నారు.

## పీపుల్స్ జేపీసీ ఆధ్వర్యంలో ఫార్మా గ్రామాల పర్యటన

**-వ్యవసాయ భూముల్లో పార్మ కంపెనీలు అవసరమా -ప్రొఫెసర్ హరగోపాల్**

**-2013 చట్టాన్ని తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ -ముఖ్యమంత్రి మాట మార్చొద్దు**

**-ఫ్యూచర్ సిటీ ఎవరికోసం, పారిశ్రామికవేత్తల కోసమా**






యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 23):. తెలంగాణ పీపుల్స్ జెఎసి ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ప్రతినిధులు ఫార్మాసిటీ గ్రామాలలో పర్యటించారు. బుధవారం అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్, అడ్వకేట్ సాజిత్, డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ వనమాల మాట్లాడుతూ.. ఫార్మాసిటీ గ్రామాలలో పొలాలు, వ్యవసాయాన్ని, పరిశీలించి రైతులు, రైతు కూలీలతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కోర్టు ఆర్డర్ కు వ్యతిరేకంగా ఫెన్సింగ్ వేసిన ప్రాంతాలను సందర్శించారు. పేద రైతుల నుండి బలవంతంగా భూములు గుంజుకోవడం ఏంటని ప్రశ్నించారు. స్వచ్ఛమైన వాతావరణంలో వ్యవసాయ పొలాల్లో విషపూరితమైన కంపెనీలు పెట్టడం అవసరమా అని వారు ప్రశ్నించారు. 2013 చట్టం కీర్తిశేషులు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఏఐసిసి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీకి తెలియదా అని విమర్శించారు. గత ప్రభుత్వం ఫార్మాసిటీ తీసుకొస్తే ప్రజలు వ్యతిరేకంగా తిరగబడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఫార్మాసిటీని రద్దు చేస్తామని మాట తప్పడం ఎంతవరకు సమంజసం అని హెచ్చరించారు. ఫార్మా రైతులను భయాందోళన గురిచేసి వారి భూములపై ఫినిషింగ్ వేసి, పోలీసు బలగాలతో భయపెట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి, మంత్రులు ఫ్యూచర్ సిటీ అనే ఏజెండాతో ఎన్నికల్లో వాగ్దానం చేశారా ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని నేతలు నిప్పులు చెరిగారు. ఫ్యూచర్ సిటీ పేరుతో యాచారం మండలంలో ఉన్నటువంటి భూములను, జపాన్ పారిశ్రామికవేత్తలకు దారా దత్త చేయడమేనా ఈ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన పేదల భూములు గుంజుకోవడమే ప్రభుత్వ ఏజెండగా మారుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసిటీ రద్దు పై ప్రకటన చేయాలని, జీవో తీసుకురావాలని పీపుల్స్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వేదిక మీరా సంఘమిత్ర, అశోక్, కొండల్ రెడ్డి, రవీంద్ర, మానవ హక్కుల వేదిక నరసింహ, చైతన్య మహిళా సంఘం జ్యోతి, శ్రీదేవి, ప్రొఫెసర్ విజయ్ సెంట్రల్ యూనివర్సిటీ, ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ నాయకురాలు కవుల సరస్వతి, సామా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక అప్‌డేట్

గాంధీ భవన్ లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర పరిశీలకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సహా కీలక నేతలు హాజరయ్యారు. ఈ మీటింగ్ లో కాంగ్రెస్ కార్యకర్తలు కీలక అప్ డేట్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారా? అని గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ నేతలు ఎదురుచూస్తున్నారు. జనవరిలో నిర్వహిస్తారని అనుకున్నప్పటికీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఐతే తాజాగా దీనిపై తాజా సమావేశంలో చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే వార్డు సభ్యుల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ వరకు, కౌన్సిలర్, మేయర్ పదవులతో కలిపి లక్ష వరకు భర్తీ చేసుకునే అవకాశం ఉందని ప్రభుత్వ సలహాదారు, టీపీసీసీ నేత వేం నరేందర్ రెడ్డి అన్నారు. ఇక ఈ సమావేశంలో పార్టీలో సంస్థాగత నిర్మాణంపై చర్చించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు చేపట్టేందుకు రంగం సిద్ధం చేసింది. మూడు దశల్లో పరిశీలకులకు టాస్క్ నిర్దేశించింది. ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లా స్థాయి సమావేశాలకు కింది స్థాయి నుంచి బ్లాక్, మండల అధ్యక్షులు, ఎంపీ, పీసీసీ ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఏఐసీసీ నేతలను ఆహ్వానించాలని వివరించింది. టాస్క్ 2లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మిటింగ్స్ , టాస్క్ 3లో మండల సమావేశాలు ఏర్పాటు చేయాలని చెప్పింది.

**మీనాక్షి నటరాజన్ సూచనలు..**

పార్టీలో నేతలకు ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారు. కలిసి కట్టుగా పనిచేసి మరోసారి అధికారంలోకి రావాలన్నారు. నేతలందరూ సమన్వయంతో పని చేయాలన్నారు.

**టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలు**

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ క్యాంపెయిన్ ను విజయవంతం చేయాలన్నారు. కోఆర్డినేటర్లు తమకు ఇచ్చిన బాధ్యతలను అత్యుత్తమంగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ప్రశంసించారు. మొత్తం పరిశీలకుల సమావేశంలో పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు

## కొత్తూరులో కొవ్వొత్తుల ర్యాలీ

**-ఉగ్రవాదుల దాడి అమానుషం - దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**-కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బతక లావణ్య దేవేందర్ యాదవ్**





కొత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 23)
యాత్రికులపై ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బతుక లావణ్య దేవేందర్ యాదవ్. ఆమె మాట్లాడుతూ...జమ్ము కాశ్మీర్ పహాల్గం లో యాత్రికులపై దాడి భారతీయులను తీవ్రంగా కాల్చివేస్తుంది. ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఉగ్రవాదులను చట్టపరంగా శిక్షించాలని, ఉగ్రవాదులు హిందూ భారతీయులనే టార్గెట్ చేస్తూ 28 మంది యాత్రికులను, పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను కూకటి వేళ్లతో పెకిలించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ కర్తవ్యం గా ఆక్రమంగా దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ లోకి ఏ విధంగా ఉగ్రవాదులు ప్రవేశిస్తున్నారో నిగా పెట్టాలని చొరబడ్డ ఉగ్రవాదులను అక్కడికక్కడే చంపివేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ బతుక లావణ్య దేవేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కొవ్వొత్తుల ర్యాలీలో పార్టీలకు అతీతంగా పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కు చెందిన నాయకులు, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, వీరమోని దేవేందర్ ముదిరాజ్, వేణుగోపాల్ గౌడ్, లక్ష్మణ్, నాగరాజు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులు ఎస్బిఐ బ్యాంకు ఖాతాతో జీరో అకౌంట్ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని కొండమల్లేపల్లి మేనేజర్

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 23
పాఠశాల విద్యార్థులు ఎస్బిఐ బ్యాంకు ఖాతాతో జీరో అకౌంట్ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని ఎస్బిఐ బ్రాంచ్ కొండమల్లేపల్లి శాఖ మేనేజర్ కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి నాగేశ్వర్ రావు గారు, సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, నజీరుద్దీన్,బ్యాంకు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్ర దాడులను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

## -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి ఏప్రిల్ (23):
కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా 30 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని హిందూవాహిని , హిందూ సంఘాల ఆధ్వర్యంలో కన్యాకాపరమేశ్వర టెంపుల్ నుండి షాద్ నగర్ ముఖ్య కూడలి వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, హాజరై కొవ్వత్తుల ర్యాలీ లో పాల్గొనడం జరిగింది.
విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూఉగ్రదాడిలో 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని అన్నారు.అమాయక యాత్రికులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు, ఉగ్రవాధులను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు.ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లిం ల మధ్య ఐక్యతను విచ్చిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. పాకిస్థాన్ లాంటి శత్రు దేశాలు మన దేశాన్ని మతాల పేరు మీద విభజించాలని చూస్తే మన దేశంలో ఉన్న శత్రువులు కులాల పేరు మీద విభజించాలని చూడడం సిగ్గు చేటని




అన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు చెట్ల వెంకటేష్, పాతపల్లి కృష్ణా రెడ్డి,ఇస్నాతి శ్రీనివాస్, వెంకటేష్ గుప్త, మనోహర్ రెడ్డి, చేగు సుధాకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్,వంశీ కృష్ణ,అత్తాపురం మహేందర్ రెడ్డి,




నాగిళ్ల ప్రభాకర్, మఠం రాచయ్య, మల్ చలం మురళి, రమేష్, ఋషికేష్, బీసీ సేన మహిళా అధ్యక్షురాలు బాషా వరలక్ష్మి,బజరంగ్ దళ్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, పెద్ద మొత్తంలో హిందూ బంధువులు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ రజతత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంపై ఉత్కంఠ

దారులన్నీ అటువైపే, నేతలు, కార్యకర్తలు, ప్రజలంతా ఆ సభ వైపే కదం తొక్కారు. ఎల్కతుర్తి సభకు లక్షలాదిగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు సమయం దగ్గరపడుతోంది. పార్టీ ఆవిర్భావమై 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కనీవినీ ఎరుగని రీతిలో సిల్వర్ జూబ్లి వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభలో మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తెలంగాణలో అధికారం కోల్పోయిన ఏడాదిన్నర తర్వాత నిర్వహిస్తున్న అత్యంత భారీ బహిరంగ సభ. ఈ సభలో మాజీ సీఎం కేసీఆర్ బహిరంగంగా చాలా గ్యాప్ తర్వాత ప్రసంగించబోతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ పెద్దగా బయటికి వచ్చిన సందర్భాలు లేవు. అసెంబ్లీ సమావేశాలకు కూడా రెండు సార్లు మాత్రమే హాజరయ్యారు. అప్పుడప్పుడు పార్టీ నేతలకు దిశానిర్దేశంలో మాట్లాడిందే తప్ప...ప్రజల్లోకి వచ్చి ప్రసంగించలేకపోయారు. ప్రజా సమస్యలపై కూడా అడపాదడపా స్పందించారే తప్ప...ప్రభుత్వాన్ని కేసీఆర్ గట్టిగా నిలదీయలేకపోయారు. కేటీఆర్, హరీశ్ రావు, కవిత వంటి బీఆర్ఎస్ నేతలే నిత్యం ఏదో అంశంపై కాంగ్రెస్ పాలనపై పోరు సాగిస్తున్నారు. కేసీఆర్ కనీసం పార్టీ నేతలకు కూడా కలవలేకపోతున్నారు. కానీ ఈ రజతోత్సవ సభ వాటన్నిటికి సమాధానం చెప్పనుందని ఆ పార్టీ శ్రేణులు చెప్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకంగా ఉందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ఎన్నో సమస్యలు ఎదురయ్యాయని, జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నారని అంటున్నారు. ఐతే కేసీఆర్ వీటిపై ఏ విధంగా విమర్శనాస్త్రాలు సంధిస్తారోనని ఉత్కంఠగా మారింది. కేసీఆర్ రాజకీయాల్లో ఏది మాట్లాడినా...పక్కా సమాచారం, వ్యూహంతో మాట్లాడుతారు. గతంలో కాంగ్రెస్ పాలనపై మాట్లాడుతూ...కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలనే...సయమనం పాటించామని చెప్పారు. ఐతే ఏడాదిన్నర గడిచిపోయింది. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనపై ఓ అంచనాకు వచ్చారు. కేసీఆర్ కూడా ఏడాదిన్నరగా అన్ని గమనిస్తూనే ఉన్నారు. వీటన్నిటిపై రజతోత్సవ సభలో ప్రసంగిస్తారని అంటున్నారు. తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నిరంతరం రైతుల బాగు గురించే ఆలోచించారు. రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతు బంధు ఆ పార్టీని రైతుల మనసుల్లో చిరస్మరణీయం చేసింది. రైతు బీమా, రుణమాఫీ, పెన్షన్లు, ఎరువుల పంపిణీ, సాగు, తాగు నీరు అందజేత, కాళేశ్వరం ప్రాజెక్టు వంటివి బీఆర్ఎస్ పాలనలో ఎప్పటికీ గుర్తిండిపోయేవి. ఐతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు రుణమాఫీ వంటివి చేసినప్పటికీ ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చలేకపోతోంది. రైతు బంధును ఇందరమ్మ రైతు భరోసాగా మార్చి ప్రారంభించినప్పటికీ డబ్బులు ఖాతాలో జమ చేయలేకపోయింది. రైతు బీమా ఊసే లేదు. ఆరు గ్యారంటీలో కొన్ని అమలైనప్పటికీ అందరు లబ్దిదారులకు అందడం లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీంతో పాటు రాష్ట్రంలో అనేక సమస్యలు, కంచ గచ్చిబౌలి, లగచర్ల భూముల అంశం, ధరణి, నిరుద్యోగ భృతి, పెన్షన్లు వంటివి ప్రభుత్వానికి వ్యతిరేకతను మూటగట్టాయంటున్నారు. దీంతో వీటిపై కేసీఆర్ ఏ విధంగా ప్రసంగిస్తారోనని అందరి మధిలో మెదులుతోంది.

కేసీఆర్ మరోసారి ప్రజల గొంతుకగా మారి ప్రసంగిస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎల్కతుర్తి సభ ద్వారా చెడుగుడు ఆడుకుంటారని అంటున్నారు. కేసీఆర్ ప్రసంగంతో కాంగ్రెస్ నేతలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్తారని అంటున్నారు.

అంతేకాదు...ఎల్కతుర్తి సభలో కేసీఆర్ ప్రసంగం తర్వాత బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ మొదలవుతుందని ఆశిస్తున్నారు. ఇన్నాళ్లు ఒక లెక్క ఇక నుంచి మరో లెక్క అనేలా పరిస్థితిలో మార్పు ఉంటుందని బీఆర్ఎస్ శ్రేణులు భావిస్తున్నారు. మరి కేసీఆర్ కాంగ్రెస్ పాలనపై ఏ విధమైన అస్త్రాలు సంధించనున్నారు.? తెలియాలంటే...ఈనెల 27 వరకు వేచి చూడాల్సిందే.

# ఉగ్రవాదం నశించాలి

## పహాల్గాం ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం మాజీ ఎంపిటిసి శివ గౌడ్

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 23

జమ్మూ కాశ్మీర్ పహల్గంలో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నాయకుడు మాజీ ఎంపీటీసీ శివ గౌడ్ బీజేవైఎం నాయకుడు నెల్లికంటి గోపి అన్నారు. బుధవారం స్థానిక చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి ఉగ్రవాదం నశించాలి, దాడికి పాల్పడిన వారిని ఉరితీయాలని నినాదాలు చేశారు. ఇటువంటి నీచమైన చర్యలకు పాల్పడడం పాకిస్తానికే చెందుతుందని త్వరలో బుద్ధి చెబుతామని అన్నారు. దాడికి పాల్పడిన వారిని ఉరితీయాలని డిమాండ్ చేశారు . ఉగ్రముకల దాడిలో ఆశువులు బాసిన వారికి నివాళులు అర్పించారు. ముష్కరులు చంపే ముందు కూడా హిందువుల కాదా అని నిర్ధారణ చేసుకొని హిందువులనే చంపడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 375 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత అందాల కాశ్మీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని దీంతో టూరిజం కూడా పెరిగిందని అన్నారు. భారతదేశంలో అలజడి సృష్టించాలని ఇటువంటి నీచమైన ఉగ్రదాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి మూల్యం చెల్లించుకోక తప్పదని వారన్నారు .ఈ కార్యక్రమంలో జాగటి మల్లేష్, కుంభం యాదగిరి, మలికంటి కిరణ్ ,గంట శ్రీనివాస్, అంజి నాయక్, చందు నాయక్ ,కూన భానుచందర్, జితేందర్, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు






# పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తుర్కయంజాల్ శాఖ ప్రారంభోత్సవం


తుర్కయంజాల్-సాయి సూర్య: పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తుర్కయంజాల్ శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య హాజరై పోచంపల్లి అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌ను బ్యాంక్ అధ్యక్షులు తడక రమేష్తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య బ్యాంక్ లావాదేవీలు, రుణాలు అందజేత వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ధనరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, పోచంపల్లి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు, బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖాళీ కానున్న సీఎస్,డీజీపీ పోస్టులు

**-సీఎస్, డీజీపీ పోస్టులకు రేసులో కీలక అధికారులు-కొత్త వారిని ఎంపిక చేసేందుకు ప్రభుత్వం కసరత్తు**

**-రామకృష్ణరావు, జయేశ్ రంజన్, వికాస్ రాజ్ ఎవరిని పదవి వరిస్తుంది? -రేసులో రవి గుప్తా, సీవి ఆనంద్, శివధర్ రెడ్డి సహా ఐదుగురు.**













సాయి సూర్య-డెస్క్:

తెలంగాణలో అత్యున్నత పదవులు ఖాళీ కానున్నాయి. రాష్ట్రానికి ఆయువుపట్టుగా, ప్రభుత్వాన్ని నడిపే ఉన్నతాధికారులుగా, సూపర్ బాస్ పోస్టులకు కొత్త వారిని నియమించే సమయం ఆసన్నమైంది. ముఖ్యమంత్రి తర్వాత కార్యనిర్వాహక విధులు నిర్వహించే ఈ పోస్టుల్లో ప్రస్తుతం ఉన్న వారు రిటైర్మెంట్ కాబోతున్నారు. మరి వారి స్థానంలో ఎవరు రాబోతున్నారు. ఎవరిని పదవి వరించబోతోంది. ప్రభుత్వం ఎవరి వైపు మొగ్గు చూపుతోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులకు అనుమతి ఇస్తుందా? ఈ పదవిపై గంపెడాశలు పెట్టుకున్న ఆ అధికారులు ఎవరు? ఆ పోస్టులకు తర్వాతి వరుసలో ఉన్నది ఎవరు? ఇప్పుడే లాబీయింగ్ మొదలైందా? ప్రస్తుత అధికారులు, పదవి విరమణ తర్వాత ఏం చేయబోతున్నారు. ప్రభుత్వం వారి సేవలు వినియోగించుకుంటుందా?

తెలంగాణ ప్రభుత్వంలో అత్యున్నత అధికారి పోస్టులు ప్రధానంగా రెండున్నాయి. ఒకటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. ఈ పదవులకు త్వరలో కొత్త వారిని నియమించే అవకాశం ఉంది. ప్రస్తుతం సీఎస్‌గా శాంతి కుమారి ఉన్నారు. ఆమె 2023 జనవరి 11న తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. శాంతి కుమారి పదవి కాలం ఈ నెల 30తో ముగియనుంది. శాంతి కుమారి 30న పూర్తిగా ఐఏఎస్ పదవి నుంచి రిటైర్ అవ్వనున్నారు. ఈ క్రమంలో కొత్త వారిని సీఎస్‌గా నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఐతే ఇప్పటికే కొన్ని పేర్లను పరిశీలించినట్టు సమాచారం.

**ప్రస్తుత సీఎస్ శాంతి కుమారికి కొత్త బాధ్యత అప్పగిస్తారా?**

తెలంగాణలో సీఎస్‌గా రిటైర్ అయిన వారి సేవలను ప్రభుత్వాలు వినియోగించుకున్నాయి. ఈ విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా శాంతి కుమారి సేవలను కొనసాగించాలని ఆలోచనలో ఉందట. దీంట్లో భాగంగా శాంతి కుమారిని ప్రభుత్వ సలహాదారుగా నియమించే అవకాశం ఉందంటున్నారు. ఐతే కొన్ని రోజుల కిందే సమాచార, ప్రసార శాఖలో కీలక పదవి ఇవ్వడానికి ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయగా...అందుకు శాంతి కుమారి ఆలోచించి నిర్ణయం చెబుతానని చెప్పారట. శాంతి కుమారి తర్వాత ఎవరిని సీఎస్‌గా నియమించాలనే కసరత్తు చేస్తోంది ప్రభుత్వం.

**రేసులో కీలక అధికారులు**

ప్రస్తుతం రేసులో రామకృష్ణారావు, వికాస్ రాజ్, జయేశ్ రంజన్ వంటి కొంత మంది ఉన్నారు. రామకృష్ణరావు ఆగస్టు నెలాఖరుకు రిటైర్డ్ అవ్వనున్నారు. దీంతో ఆయనను నియమిస్తుందా? లేక వేరే వారి వైపు మొగ్గు చూపుతుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇక జయేశ్ రంజన్, వికాస్ రాజ్ కూడా సీనియర్లుగానే ఉన్నారు. జయేశ్ రంజన్ పదవికాలం 2027లో ముగియనుండగా, వికాస్ రాజ్ 2028లో రిటైర్డ్ అవుతారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జయేశ్ రంజన్ గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా సీఎంతో సత్సంబంధాలు ఉన్నాయి. ఇక బిహార్ కు చెందిన వికాస్ రాజ్ ఎన్నికల సమయంలో సీఈవోగా ఉన్నారు. వీరిద్దరు 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారులే. ఇప్పటికే వీరిద్దరూ కీలక పదవుల్లో ఉన్నారు. ఐతే వీరిలో ఎవరినో ఒకరిని నియమిస్తుందా? లేక మరో వ్యక్తికి పదవి ఇస్తుందా? అనే చర్చ జరుగుతోంది.

**ఇక డీజీపీగా ఎవరిని నియమిస్తారో..?**

తెలంగాణ డీజీపీ పదవి కూడా అత్యంత కీలకమైనది. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంలో ఈ పోస్టు ప్రధానమైనది. సీఎస్ తర్వాత డీజీపీ పోస్టు కీలకం. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా జితేందర్ కొనసాగుతున్నారు. జితేందర్ గత ఏడాది జులై లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవికాలం ఈ సెప్టెంబర్‌తో పూర్తికానుంది. దీంతో ఇప్పటి నుంచి కసరత్తు మొదలుపెట్టింది ప్రభుత్వం. ఈ పోస్టు కోసం కొందరు పోటిపడుతున్నారట.

నియమనిబంధనల ప్రకారం సీనియార్టిని బట్టి పోస్టుకు ఎంపిక చేస్తారు. జితేందర్ కంటే ముందు రవిగుప్తా కొంతకాలం డీజీపీగా పని చేశారు. ప్రస్తుతం రవిగుప్తా హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. 1990 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన రవి గుప్తా రిటైర్డ్ కాబోతున్నారు. ఇక హైదరాబాద్ సీపీ సీవి ఆనంద్, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డి, సౌమ్యా మిశ్రా, శిఖ గోయల్ పేర్లు కూడా ఈ పోస్టు రేసులో వినిపిస్తున్నాయి. సీవీ ఆనంద్ 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. గతంలోనే డీజీపీగా ఎంపిక చేస్తారని చర్చ జరిగింది. కానీ సీనియార్టీ ప్రకారం జితేందర్‌ను ఎంపిక చేసింది. ఇప్పుడైనా అవకాశం ఇస్తారా అనే చర్చ జరుగుతోంది. సీవీ ఆనంద్ సీనియర్ ఐపీఎస్ మాత్రమే కాదు...ప్రభుత్వాధినేతకు బంధువు కూడా అని చెప్తున్నారు. ఐతే ఎవరికి అనుకూలంగా పనిచేయకుండా చట్ట పరిధిలో పని చేస్తారని పేరుంది. ఇలా అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని ఈసారి ఆయననే డీజీపీగా నియమిస్తారని చర్చించుకుంటున్నారు. ఐతే ఐదుగురిలో కొంతమంది పోలీస్ అధికారుల పనీతీరుపై ఇప్పటికే సీఎం ఆగ్రహంగా ఉన్నారట. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరు, గొడవలు, ఘర్షణలపై ముందుగానే ప్రభుత్వాన్ని కొందరు హెచ్చరించకపోవడంపై అసహనంగా ఉన్నారట. కానీ పదవి ఎంపికలో నియమనిబంధనలు పాటించాలని...ఈ ఐదుగురి పేర్లను సిఫారసు చేసినట్టు సమాచారం. వీరిలో కేంద్ర హెూంశాఖ అనుమతించిన వారిని డీజీపీగా నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

మొత్తంగా రాష్ట్రంలో ప్రభుత్వ కీలక అధికారుల ఎంపిక ఆసక్తి రేపుతోంది. సీఎస్, డీజీపీగా ఎవరిని నియమిస్తుందో చూడాలి.



# కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత





వలేటివారిపాలెం మండలంలో అంక భూపాలపురం అయ్యవారిపల్లి సచివాలయాలు గోకులం షెడ్లు సిసి రోడ్డు ప్రారంభించారు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అగ్రికల్చర్ నిర్వీరం చేసింది రైతులకు పనిమిట్లు అందించిన దాఖలాలు లేవు ఏదో తూతు మంత్రంగా మంత్రంగా రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం బలపరిచారు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం పరికిరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర దేవ్ మండల సంబంధిత అధికారులు మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం టిడిపి నాయకులు ప్రగడ శ్రీనివాసులు ప్రగడ నరసింహారావు ప్రగడ మోహన్ రావు పంది లక్ష్మీనారాయణ బక్క ముందల మాల్యాద్రి గొర్రెపాటి మాధవ గొర్రెపాటి శ్రీనివాసులు వేమూరి రాజా కోడలి భాస్కర్ పాలేటి రవి వలేటి మధు వలేటి నరసింహం కాకుమాని ఆంజనేయులు వలేటి నరసింహం కాకుమని హర్ష గుత్తా మహేశ్వర రావు గుత్తా తిరుపతయ్య మన్నం మాధవరావు గుత్తా అచ్యుత్ పిల్లి రామచంద్ర రెడ్డి మార్తాల సుబ్బారెడ్డి మార్తాల వెంకటరెడ్డి కామినేని వీరయ్య చొప్పర బ్రహ్మయ్య చొప్పర వసంతరావు చెరువుపల్లి సాంబయ్య పసుపులేటి సుధాకర్ ఉన్నం పాండురంగరావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రహదారిపై భద్రతపై అవగాహన కల్పించిన అధికారులు

కందుకూరు,

కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం పామూరు బస్టాండ్ సర్కిల్ నందు వాహనములపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి అదేవిధంగా వాహనముల యొక్క ధ్రువపత్రాలను పరిశీలించుట జరిగినది. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సీటు బెల్ట్ లేకుండా ప్రయాణం చేయుచున్న 2 మోటారు కార్ వాహనములను, పరిమితిని మించి ప్రయాణం చేయుచున్న 2 ఆటో రిక్షాలకు మరియు ఒక గూడ్స్ వాహనములకు డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణముగా కేసు నమోదుచేయడం జరిగినది. ఈకార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ రవాణశాఖాధికారి టివియన్ నాగ లక్ష్మీ వాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనమును నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వాహనములలో ఉంచుకోవలసిన ధృవీకరణ పత్రముల గురించి తెలియచేస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనములను నడుపవలెనని తెలియచేశారు.



# కావలిలో కర్రసాము,కరాటే,శిక్షణ.... ఆసక్తి గలవారు పాల్గొనండి

## -మాస్టర్...జెరు బ్బాబేలు

కావలి



నెల్లూరు జిల్లా కావలి లో గత ఏడునెలల నుంచి ఎందరో స్కూల్ విద్యార్థులకు చిన్నారులకు కర్ర సాము,కరాటి టైక్వాండో లో మాస్టర్ జెరుబ్బాబేలు శిక్షణ కల్పించారు.సీతారామపురం,వింజమురు,ఉదయగిరి, కావలి పలుప్రాంతాలలో అనేక మంది పిల్లలకు శిక్షణ ఇచ్చి ఎన్నో మెడల్స్ సాధించారు.ఇప్పుడు మన కావలి లో స్థానిక విట్స్ కాలేజ్ వద్ద ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ నందు కర్ర సాము,టైక్వాండో లో శిక్షణకల్పిస్తున్నారు.యువతి ,యువకులు వారి ఆత్మరక్షణ కొరకు ఈ నెల 25 వ తేది నుంచి మే చివర వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మాస్టర్ జెరుబ్బాబేలు తెలిపారు.కావున కావలి పట్టణ మరియు పరిసర ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# చెన్నైలోనే "సీబా ఇన్స్టిట్యూట్" ని సందర్శించిన "డా.బీద మస్తాన్ రావు యాదవ్"

కావలి,



బుధవారం రోజు చెన్నైలోని "సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వా కల్చర్" (%జ×దీూ%) ని రాజ్యసభ సభ్యులు డా. బీద మస్తాన్ రావు యాదవ్ సందర్శించారు. సీబా డైరెక్టర్ మరియు ఇతర సిబ్బందితో రొయ్యల కు సోకే వ్యాధి నివారణ అంశాలపై చర్చించారు.రొయ్య రైతులు ఎదుర్కొంటున్న వ్యాధుల నివారణ పై సీబా ఇన్స్టిట్యూట్ ద్వారా తగినంత స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి ఆక్వా రైతులకు చేయూత అందించాలని కోరారు. సెప్టెంబర్‌లో సీబా ఇన్‌స్టిట్యూట్ లో నిర్వహించనున్న రొయ్యల వ్యాధుల సర్వైలెన్స్ కార్యక్రమం గురించిడా. బీద మస్తాన్ రావు యాదవ్ చర్చించారు.సీబా ఇన్స్టిట్యూట్ ను సందర్శించినందుకు డైరెక్టర్ మరియు ఇతర అధికారులు డా.బీద మస్తాన్ రావు యాదవ్ కిధన్యవాదాలు తెలిపారు.

# తక్షణ పోలీస్ సహాయం కోసం మహిళలు "శక్తి యాప్" ను వినియోగించుకోవాలి.



కడియం, : తక్షణ పోలీస్ సహాయం కోసం మహిళలు "శక్తి యాప్" వినియోగించుకునే విధానంపై జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ ఆదేశాల మేరకు ధవలేశ్వరం బాలికల ఉన్నత పాఠశాల, శివానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, కాటన్ పేట ఇతర గృహ సముదాయాల్లో శక్తి బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించాయి. గృహిణిలకు, మహిళలకు, విద్యార్థినిలకు "శక్తి యాప్" గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ "శక్తి యాప్" మహిళల భద్రత కొరకు రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శక్తి యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే క్షణాల్లో సమీపంలోని పోలీసులకు సమాచారం చేరుతుందన్నారు. ఫోన్ లొకేషన్ ఆధారంగా 10 నిమిషాలలో పోలీసులు బాధితుల వద్దకు చేరుకుంటారని అన్నారు. అలాగే చదువుకునే చిన్నారులకు సెల్ఫోన్ ఇవ్వద్దని వాటి వలన కలిగే నష్టాలపై వివరించారు. అలాగే వేసవి సెలవుల్లో చిన్నారుల కదలికలపై పెద్దలు గమనిస్తూ ఉండాలని అన్నారు.

# పేదరికంలోనూ ప్రతిభ...

## పదో తరగతిలో 592 మార్కులతో సత్తా చాటిన జోష్ణ..

కావలి రూరల్, ఏప్రిల్ 23: కావలి మండలం అనేమడుగు పంచాయితీ సర్వాయిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పేద ఆర్యవైశ్య విద్యార్థిని ఇన్నమురి జోష్ణ అద్భుత విజయం సాధించింది. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో జోష్ణ 600 మార్కులకు గాను ఏకంగా 592 మార్కులు సాధించి పాఠశాలలోనే కాకుండా ఆ పంచాయతీలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచింది.చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న



జోష్ణ తల్లిదండ్రులు తమ కుమార్తెను ఉన్నతంగా చదివించాలని ఆకాంక్షించారు.వారి ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారం, జోష్ణ యొక్క పట్టుదల, శ్రద్ధ ఈ ఘన విజయానికి బాటలు వేశాయి. పేద కుటుంబంలో పుట్టినా, ఎంతో కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితం సాధించిన జోష్ణను గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు.కావలి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి సెవెన్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు, జోష్ణను ప్రత్యేకంగా అభినందించారు. కావలికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, తిరుమల ప్రోవిజన్స్ అధినేత శ్రీ పాదర్తి సురేష్ బాబు కూడా జోష్ణ ప్రతిభను కొనియాడారు. పేదరికంలో ఉన్నా మొక్కవోని దీక్షతో చదివి ఉత్తమ ఫలితం సాధించిన జోష్ణ ఎందరికో స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. జోష్ణ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారంతా ఆకాంక్షించారు.



# బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య లబ్ధి పొందాలని మండల విద్యాధికారి ఆర్ నాగేశ్వరావు గారు కోరారు

కొండమల్లేపల్లి సాయిసూర్య న్యూస్ ఏప్రిల్ 23

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగిన అన్ని ప్రతిభా పోటీలలో ప్రథమ స్థానంలో జిల్లా స్థాయిలో నిలవడం జరిగింది. కావున తల్లిదండ్రులు కచ్చితంగా మా పాఠశాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మల్లెలజనార్దన్ రెడ్డి,కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, శ్రీనివాస చారి శివ ప్రసాద్ రెడ్డి,సరస్వతి, నీరజ, శ్రీదేవి, నాగార్జున, బాలాజీ, బాబు, మధు,సైదులు,గణేష్, శ్రీధర్,ఆంజనేయులు,వెంకట్,పద్మ ప్రియ, శోభ రాణి, శ్రీను నాయక్, అశోక్ కుమార్, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# అందరి ఆమోదంతోనే భూభారతి

గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో
అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు-ందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రోసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు- , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

# ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

హైదరాబాద్,ఏప్రిల్ 23

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# కడియపులంక కు మార్చురీ ఫ్రీజర్ బాక్స్ బహూకరణ

కడియం,

అత్యవసర పరిస్థితులలో మృద్దేహాలను ఉంచేందుకు అవసరమైన మార్చురీ ఫ్రీజర్ బాక్స్ ను కడియం మండలం బుర్రిలంకకు చెందిన పాఠంశెట్టి శ్రీనివాస చక్రవర్తి బహుకరించారు. కడియపులంక పరిసర గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ ఫ్రీజర్ బాక్స్ గత కొంతకాలంగా పూర్తిగా పాడైపోయి మూలన పడింది. ఇది తెలుసుకున్న శ్రీనివాస్ చక్రవర్తి మళ్ళీ సుమారు రూ.30 వేల తో మరమ్మత్తులు చేయించి బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుస్మిత జోన్స్ కు అందజేశారు.చక్రవర్తి తన తాతయ్య నానమ్మలు పాఠంశెట్టి సత్యం, మంగాయమ్మ ల పేరున పదేళ్ళ క్రితమే ఈ బాక్స్ ను సమకూర్చారు.ఇది చాలా మందికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా దీని అవసరం ఉన్న వాళ్ళు తీసుకెళ్లవచ్చు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, మల్లు ధనుంజయ కుమార్,సుంకర రాజబాబు, పాఠంశెట్టి మైత్రేయ, గట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



# షెల్గిర ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

మనూర్)
మనుర్ మండల పరిధిలోని షెల్గిర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ పాఠశాల వార్షికోత్సవ వేడుకల కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి, జిల్లా పరీక్ష నిర్వహణ అధికారి,మండల విద్య అధికారి తదితరులు పాల్గొన్నారు.ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంప్రాథమిక పాఠశాల షెల్గిర, మనూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చక్కటి ప్రదర్శనలు ప్రదర్శించి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం నిజంగా అభినందించదగ్గ విషయం ... ఒక ప్రాథమిక పాఠశాల ఇంత ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి కూడా వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది... ఒక మారుమూల ప్రాంతంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కి, పాఠశాల సిబ్బంది అందరినీ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. గత విద్యా సంవత్సరంలో ఆ పాఠశాలలో 60 మంది ఉన్న విద్యార్థుల ఉన్న సంఖ్యను 95 వరకు పెంచడం జరిగింది... , బడిబాట కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది.అదేవిధంగా గ్రామంలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల కృషికి మెచ్చుకొని శాసనసభ్యులు డాక్టర్ సంజీవ్ రెడ్డి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే గ్రంథలయానికి అవసరమైన పుస్తకాలన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకటించడం జరిగింది...




ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులైనా వీరయ్య, నర్సింలు,రాములు,విఠల్, ప్రశాంతి,విద్యార్థిని,విద్యార్థులు, గ్రామ పెద్దలు, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని బైజా సాబా ని అభినందించిన పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్

(నారాయణఖేడ్
ఖేడ్ మున్సిపాలిటీకి చెందిన ఆటో డ్రైవర్ ఎం.ఏ. హకీమ్ కుమార్తె బైజా సాబా నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతూ రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం గర్వకారణంగా ఉంది. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ ఆమె ఇంటికి వెళ్లి, ఆమెను ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీమ్, జుబేర్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు



# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్

(నారాయణఖేడ్
నారాయణ ఖేడ్ లోని శ్రీ బసవ కళ్యాణమండపం లో జరిగిన బజరంగ్ దళ్ జగదీష్ కుమారుల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొని చినరులను ఆశీర్వదించిన జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ వారితోపాటు ఈ కార్యక్రమంలో వారి సోదరుడు జీవన్ పటేల్,నాలుగవ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బోరంచ విట్టల్, రిపోర్టర్ భూమన్న,బి. తుకారాం, తదితరులు పాల్గొన్నారు.



# భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి' దోహదం

## ౧- కలెక్టర్ క్రాంతి వల్లూరు

అందోల్)
తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మక కార్యక్రమం, భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు , కంది మండలం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం, రెవిన్యూ అవగాహన సదస్సు లో ముఖ్య అతిధులు గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరూ , ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి సందేశాన్ని ద్వారా రైతులు వీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టం సాదా బై నామాలకు పరిష్కారాలు దొరుకుతాయని, పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయించబడతాయని, భూ సమస్యలలో ఎస్సీ ఎస్టీ ఓబీసీ ప్రజలందరికీ ఉచిత న్యాయ సహాయం కూడా అందుబాటులో ఉంటుందన్నారు .భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం చేస్తుందని తెలిపారు.
ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు.భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు.భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. అనంతరం భూలబ్ధిదారుల సమస్యలపై సమాధానాల ద్వారా



నివృత్తి చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, ప్రజలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కక్ష సాధించు కొరకే ఇలాంటి సంఘటనలు

(నారాయణ ఖేడ్
జమ్మూ కాశ్మీర్ పహెల్గామాలో జరిగిన తీవ్ర వదులు జరిపిన కల్పులలో హిందూవులను కాల్చి చంపారు తీవ్ర వాదులు , ఐడీ కార్డులు చూసి మరి కాల్చి చంపారంటే తీవ్రవాదులకు హిందువుల పైన కక్ష సాధించు కొరకే ఇలాంటి సంఘటనలు చేస్తున్నామని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఈ సీ సభ్యుడు అరుణ్‌రాజ్ శేరికార్ అన్నారు. వారి ఆత్మ శాంతించాలని దేవున్ని వేడుకున్నారు .వాక్ఫ బోర్డు సవరణ చేసినందుకు అన్ని రాజకీయ పార్టీ ల ముస్లిం సోదరులంతా కలిసి మోడీని వ్యతిరేకిస్తూ ధర్నా లు చేసారు మరి పహల్గమ జరిగిన తి వ్ర వాదుల కల్పుల్లో హిందూవులు అంటే భారతీయులు కాదా మరి వారి కోసం ఒక్క ముస్లిం వ్యక్తి కూడా విమర్శించకపోవటం ఎంతో దౌర్భాగ్యం అని అరుణ్‌రాజ్ శేరికార్ అన్నారు. హిందూస్థాన్ కాపాడుకోవాలని తీవ్ర వదులను హతమార్చాలని కోరుకున్నారు . ముఖ్యంగా మన దేశం లో రోహింగ్యాల సంచారం యెక్కువ ఏదని మన నారాయణఖేడ్ లో ఉన్నట్టు తెలుస్తుందని వారిని గుర్తు చేసి తరిమి కొడతామని అరుణ్ రాజ్ శేరికార్ బిజెపి పార్టీ నారాయణఖేడ్ తరపున విన్నవించుకున్నారు



# మాస్టర్ రఘునాథ్ పెళ్లి వేడుకలు ఘనంగా జరిగాయి

నాగలి గిద్ద)
నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్దలో మాస్టర్ రఘునాథ్ పెళ్లి వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుక కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శేరికర్ పండరి నాథ్,వైజనత్, ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ గౌతమ్ సిద్దు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వివాహ వేడుక కార్యక్రమంలో వైజనాత్, మోహన్ కిరణ్ జనరల్ స్టోర్ యజమాని శరుణప్ప,
టెంట్ హౌజ్ యజమాని రఘునాథ్,విజయ్ కుమార్,నిరంకర్,అబిలాస్,జరెప్ప,శంకర్,నర్సింలు,పండరి,చంద్రకాంత్, మాజీ స్కూల్ చైర్మన్ రాజు, కత్తే బద్రప్పా, ఎస్.సుమంత్,అశోక్,జీవన్ తదితర బంధువులు, మిత్రులు,స్నేహితులు పాల్గొని విజయవంతం చేసినారు



# ఆలయ చైర్మన్ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

(రాయికోడ్
రాయికోడ్ శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కుల్కర్ణి ప్రభాకర్ రావు (సతీష్ పంతులు) ను తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షులు యం.రామేశ్వర శర్మ,తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వాణి దేవులపల్లి,మహిళా తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య కార్యదర్శి గాయత్రీ కుల్కర్ణి,సంగారెడ్డి జిల్లా తెలంగాణ బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షుడు రామారావు దేశ్ పాండే, వినోద్ పాటిల్ జిల్లా జనరల్ సెక్రటరీ, కిషన్ రావు భక్షి జిల్లా కోశాధికారి,వెంకట్ రావు దేశ్ పాండే జిల్లా బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య ఉపాధ్యక్షుడు,వంశీ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య రామచంద్రపురం మండల జయంట్ సెక్రటరీ,సఖరాం జోషి రాయికోడ్ మండల తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షుడు,శ్రీనివాస్ జోషి రాయికోడ్,దేవులపల్లి హరికిషన్ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య యువనాయకులు తదితరులు తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య తరపున ఆలయ చైర్మన్ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి ప్రశంసించారు




# ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం కావాలి...

## -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు


(సంగారెడ్డి
సంగారెడ్డి జిల్లా కంది, మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో కొత్త గా నిర్మించిన అదనపు గదులను పరిశీలించిన.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం కావాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలని, వారికి ఏకరూప దుస్తులు పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవీంధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి చదివే వారు ఎక్కడైనా రాణిస్తారు

## మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్

కష్టపడి చదివే విద్యార్థులు ఎక్కడ చదివిన వారు తమ ప్రతిభను కనబరుస్తారని టి జి ఐ డి సీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఆర్ ఎల్ ర్ జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూప్ నందు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బిజీ సరయు 440/436 సాధించి రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించడం పట్ల ఆయన అభినందించారు.నేడు ప్రభుత్వం విద్యా విధానంలో తీసుకువచ్చిన మార్పుల కారణంగా మారుమూల గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి కళాశాలలో కూడా విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారంటే ఇది విద్యార్థిలకు పట్టిన ప్రతిభను బట్టి గుర్తించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించినటువంటి సరయు రాష్ట్ర స్థయిలో ర్యాంకు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులకు అభినందించి విద్యార్థినికి పూలమాల, శాలువాలతో సన్మానించీ ఇంకా ఉన్నతమైన ర్యాంకులు సాధించి జహీరాబాద్ నియోజకవర్గానికి తమ కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మాన్ కాల్ సుభాష్ గుప్తా, సీనియర్ నాయకులు రంజుల్ వైద్యనాథ్, శ్రీ కాంత్ రెడ్డి, మహమ్మద్ కుతుబుద్దీన్, మహమ్మద్ జహంగీర్ , రంగా అరుణ్ కుమార్, మహమ్మద్ తాజుద్దీన్, బిజీ సందీప్, బాల్ రెడ్డి, నిజాం తదితరులు పాల్గొన్నారు.



# ఆకునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏపీసీ సమావేశం

చేర్యాల,ఏప్రిల్24(
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అయోధ్య,ఏపీసీ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ...వేసవి సెలవుల సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని,ముఖ్యంగా ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పిల్లలను బయట ఎక్కువగా తిరగనివ్వకుండా చల్లటి ప్రదేశంలో ఉండేటట్లు చూడాలన్నారు.బావులు,చెరువుల వద్దకు పిల్లలు ఈతలకు వెళ్లకుండా చూడాలన్నారు.అనంతరం వార్షిక పరీక్షల ఫలితాలపై విద్యార్థుల ఉత్తీర్ణతలను తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి,రాధాబాయి,ప్రేమ్ కుమార్,సమ్మయ్య,రాజయ్య,సరోజినీ దేవి,భవాని,విద్యార్థుల తల్లిదండ్రులు,సంపత్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# సాధు తండాలో త్రాగే నీటి సమస్య

## -అధికారులు పట్టించుకోని పరిష్కారం చేయగలరు అని తండా ప్రజల వేడ్కోలు

కంగ్టి)
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాం గ్రామ పంచాయతీలో ఉన్న సాధుతాండలో చాలా రోజుల నుంచి వాటర్ సమస్య నెలకొనివుంది.ఇంటి ఇంటికి నల్ల కనెక్షన్లు ఉన్నాయి కానీ పైపుల్లో చత్త,చదరం,దుమ్ము, ధూళి, మట్టి ఇరుక్కోపోవడం వల్ల నీళ్లు రావడం లేదు.మా గ్రామానికి నీటి సమస్య ఉంది. మంచి నీటితో ఇబ్బంది అవుతుంది.ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన ఎవరు కూడా పట్టించుకోవడం లేరు.ఇప్పటికైనా మానవీయ కోణంలో అధికారుల స్పందించి పైపుల్లో దాగివున్న చత్తను తొలగించి ఇంటి ఇంటికి నీళ్లు వచ్చే విధంగా చేయాలని ఉప గ్రామ ప్రజలు, రాథోడ్ గణపతి,దశరథ్,దిగాంబర్ కోరుతున్నారు.



# పెహల్గాం బాధితులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ

(అందోల్
ఆందోల్ మండలం నేరడిగుంట ఎక్స్ రోడ్డులో సోషల్ వర్కర్ మిద్దెల శ్రీదర్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్ లోయలో పెహల్గాం ప్రాంతంలో ముప్పై మంది భారతీయులను కాల్చిచంపిన తీవ్రవాదులను వారికి మద్దతు ఇస్తున్న వారిని కాల్చిపాడేయలని మిద్దెల శ్రీదర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తీవ్రవాదుల దాడిలో మరణించిన వారికి సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగింది.ఏ ఒక్క కులం మీదనో మతం మీదనో దాడి జరగలేదని యావత్తు దేశం మీదనే దాడి జరిగిందని అందుకు అందరం కలిసి కేంద్ర ప్రభుత్వంకు పూర్తి మద్దతు ఇవ్వాలని రాజకీయంగా చూడొద్దని సూచించారు.ఫోన్లో మెసేజ్ పెట్టడంతో సరిపోదని ప్రతీ ఒక్కరు బయటకు వచ్చి నిరసన తెలిపినప్పుడే ప్రపంచానికి మన బాధ తెలుస్తుందని యువత నిర్లక్ష్య ధోరణి పక్కకు పెట్టి దేశం ధర్మం కోసం ఆలోచించాలని ఈసందర్భంగా యువతకి సందేశం ఇచ్చారు.ర్యాలీలో భారత్ మాతకి జై,వందేమాతరం నినాదాలతో మార్మోగిపోయింది.కార్యక్రమంలో మాజీ మెంబర్ శ్రీశైలం,కోదండ శేఖర్,చింటూ,బోయిని సత్యయ్య దడికె ఆంజనేయులు,వివిధ గ్రామాల యువకులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు



# చేర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరుల వినూత్న నిరసన

చేర్యాల,ఏప్రిల్24((
సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని దస్తావేజు లేఖరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం చేర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నూతనంగా ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని తెలుపుతూ వినూత్న పద్ధతిలో వంటావార్పు ను నిర్వహించి నిరసన చేశారు.ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,జేఏసీ చైర్మన్ వకులాభరణం నరసయ్య పంతులు పూర్తి మద్దతు తెలిపాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేసి,ఇదివరకు ఉన్న పాత విధానాన్ని కొనసాగించాలని అన్నారు.స్లాట్ బుకింగ్ వల్ల రిజిస్ట్రేషన్ దారులు నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు.పాత విధానం వలన ప్రభుత్వంకు ఏమి నష్టం వాటిల్లుతుందో తెలుపాలని,అలాగే స్లాట్




బుకింగ్ వల్ల ప్రజలకు ఏమి లాభమో తెలుపాలని వారు అడిగారు.కాంగ్రెస్ ప్రభుత్వం డాక్యుమెంట్ రైటర్ లకు లైసెన్స్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పి,ఇంతవరకు కూడా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని,సత్వరమే ఇచ్చిన మాట మీద నిలబడాలని,అలాగే స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ లను చేర్యాల దస్తావేజు లేఖరుల సంఘం



వారు డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వకులాభరణం నరసయ్య పంతులు,దస్తావేజు లేఖరుల సంఘం సభ్యులు ఎం అంజిరెడ్డి,టీ.కృష్ణమూర్తి,అంబాల శ్రీనివాస్ గౌడ్,గుర్రం కిరణ్ కుమార్,రావుల భరత్,పంజా వెంకటేష్,పాల భరత్ కుమార్,వెంకటస్వామి,ఎం.రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

(ఝరసంఘం
ఝరాసంగం మండల కేంద్రం లోని ఝరాసంగం సమేల్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,, మాజీ సీ డి సీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,యువ నాయకులు మిథున్ రాజ్,మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ గ్రామాల అధ్యక్షులు,నాయకులు ,కార్యకర్తలు తదితరులు.....



# నూతన వధువు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

(ఝరాసంగం
ఝరాసంఘం మండల మండల కేంద్రం వాసవి కళ్యాణ మండపంలో జరిగిన మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ కుమారుడి వివాహ వేడుకల్లోలి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,యువ నాయకులు మిథున్ రాజ్,మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ గ్రామాల అధ్యక్షులు,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన మనోహరమైన పునరుద్ధరణ పండుగలు

**మూడవ రోజు భారీగా తరలి వచ్చిన విశ్వాసులు.**



(జహీరాబాద్
జహీరాబాద్ పట్టణ కేంద్రంలో గల మేరీ మాత చర్చి ఎదురుగా ఓపెన్ గ్రౌండ్లో మూడు రోజులకు గాను ఏర్పాటు చేసిన ప్రార్థన కూడికలు సోమవారం సాయంత్రం ప్రారంభం కాగా బుధవారం మూడవ రోజు విశ్వాసులు భారీగా తరలివచ్చి ప్రార్థన కూడికలో పాల్గొని ఆరాధించారు. ఈ ప్రార్థన కూడికలు ఘనంగా జరిగాయి.మనోహరమైన
పునరుథ్థాన పండుగలలో బుధవారం మధ్యాహ్నం జరిగిన సేవకుల మీటింగ్ కు భారీ మొత్తంలో సేవకులు పాల్గొని ప్రార్ధించారు సత్యాసువార్త



విషయాలు ప్రస్తుత కాలంలో ఏ విదంగా సేవ ను ముందుకు తీసుకెళ్లాలి అనే అంశం పై సందేశం ఇచ్చారు.సాయంత్రం ప్రారంభమైన
కూడికలకు భారీగా జనాలు తరలివచ్చారు. ముఖ్య వర్తమానికులు రెవరెండ్ చార్లెస్ పి.జాకబ్ ఫిలదెల్ఫియాఎజిచర్చ్ విజయవాడ పాస్టర్ దైవ సందేశాన్నుఅందించారు. అంతర్జాతీయ సువార్త గాయకులు రెవరెండ్ జోయల్ బాబు అద్భుతమైన స్తుతి ఆరాధన జరిగించారు. సభకు వచ్చిన విశ్వాసులు భక్తి పరవశంలో మునిగితేలాడారు. రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ మాట్లాడుతూ మనోహరమైన పునరుథ్థాన పండుగల మూడు రోజులు అధిక సంఖ్యలో తరలి వచ్చిన విశ్వాసులకు అభినందిస్తూ ప్రార్థన కూడికల చివరి రోజు





అద్భుతమైన వర్తమానం విన్న ప్రతి ఒక్కరికి ప్రార్థన కూడుకకు దూరదూర ప్రాంతాల నుండి పాస్టర్లు, క్రైస్తవ సమాజపు పెద్దలు ప్రముఖులు అనేకులు పాల్గొనిప్రార్థించనున్నట్లు తెలిపారు. పండుగల్లో వివిధ సంఘాల పాస్టర్లు, విశ్వాసులు, క్రైస్తవ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సీడీసీ మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్

(ఝరాసంగం
ఝరాసంఘం మండల మండల కేంద్రం వాసవి కళ్యాణ మండపంలో జరిగిన మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ కుమారుడి వివాహ వేడుకల్లోలి పాల్గొన్న జహీరాబాద్ సీ డి సీ మాజీ చైర్మన్ దంపతులు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి విజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రచయ్య స్వామి,నర్సిములు పటేల్, మాజీ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్ నగేష్ సజ్జన్, తదితరులు పాల్గొన్నారు.



# విత్తన, ఎరువుల మరియు పురుగుమందుల చట్టాల మీద అధీకృత డీలర్లకు అవగాహన

(జహీరాబాద్
రంజోల్ రైతు వేదికలో డివిజన్ పరిధిలోని అధీకృత డీలర్లకి ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందుల చట్టాల మీద జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మరియు స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి కలిసి అవగాహన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం కి సంబందించి దుకాణదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకి మించి అమ్మితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ప్రతి దుకాణంలో ధరల పట్టిక, ఎరువులు, విత్తనాల నిల్వల పట్టిక ఏర్పాటు చేయాలి అని తెలిపారు. ప్రతి రోజు జరిగిన అమ్మకాలు మరియు కొనుగోలు వివరాలు నమోదు చేయాలి అని ఆదేశించారు. డీలర్లు ఎవరైనా విత్తనాలు కొంటేనే ఎరువులు ఇస్తాం అని రైతులను ఇబ్బంది పెడితే కఠిన




చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలా ఎవరైనా ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు.ప్రతి రోజు వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని అన్ని దుకాణాలను సందర్శించి ఎరువులు మరియు విత్తనాలు నిల్వల వివరాలను తనిఖీ చేయడం జరుగుతుంది అని తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఎలాంటి విత్తనాలు మరియు ఎరువుల కొరత లేదు అని తెలిపారు. ప్రతి రైతుకూ కొనుగోలుకు సంబంధించి రశీదు



తప్పనిసరిగా అందజేయాలి అని తెలిపారు. అలాగే ఈ రశీదు పంట కాలం పూర్తి అయ్యేదాకా జాగ్రత్త గా భద్రపరచుకోవాలి అని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు లావణ్య, వెంకటేశ్వర్లు, అభినాష్ వర్మ, హసునుద్దీన్, మరియు వినోద్ కుమార్ మరియు స్థానిక విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు

# కేతకిలో సి డి సి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ దంపతులు ప్రత్యేక పూజలు

(ఝరాసంగం
దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో సి డి సి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా గర్భగుడిలోని పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వారికి సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేతకి ఆలయ అభివృద్ధికి కృషి

(ఝరాసంగం ా
కేతకీ లో పాలక మండలి సమావేశం నిర్వహించారు. సమావేశం లో పలు అంశాలపై తీర్మానం చేశారు. ఆలయం నందు మాస్టర్ ప్లాన్ అమలు. ప్రసాదాల తయారీ నాణేత. నూతన సత్రం నందు డోనర్ స్కీం ద్వారా పై అంతస్తు నిర్మాణం మరియు పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. నూతన ప్రసాదం కౌంటర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ ఈఓ శివ రుద్రప్ప ధర్మకర్త సభ్యులు మల్లికార్జున్ పాటిల్, తిరుమలేష్ మహకల్,లక్ష్మణ్,నవాజ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి , శివకుమార్ మల్ శెట్టి, మలప్ప , లక్ష్మమ్మ, ,బసయ్య స్వామి పాల్గొన్నారు.



# కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



(సంగారెడ్డి
శ్రీనగర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తీవ్రంగా ఖండించారు.ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ఈ దాడి అమానవీయం, పిరికితనమని విమర్శించారు. ఇలాంటి హింసను తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ఇలాంటి దాడులు తీవ్రంగా బాధ కలిగిస్తాయని, ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. 'హింసకు ఎటువంటి ప్రయోజనం లేదు. ఇలాంటి హింసను అన్ని వైపుల నుంచి ఖండించాలి. అమాయక పౌరులపై ఇటువంటి పిరికిదాడులకు ఏ నాగరిక సమాజంలోనూ స్థానం లేదు. నేరస్తులను గుర్తించి బాధితులకు వేగంగా న్యాయం చేయాలి' అని తరిగామి తెలిపారు. పహల్గాంలో పర్యాటక అందాలను అనుభవించడానికి వచ్చిన పర్యాటకులపై జరిగిన దాడి దురదృష్టకరమని, దిగ్భ్రాంతికరమైనది అని తరిగామి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, జమ్మూకాశ్మీర్ అంతటా శాంతి నెలకొనేలా భద్రతా పరిస్థితిని సమగ్రంగా సమీక్షించి, శాంతిభద్రతలు నెలకొనేలా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దాడిలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన కుటుంబలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు

# ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కాగడాల ర్యాలీ

(జహీరాబాద్ ా
కాశ్మీర్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడులకు నిరసనగా కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది. బుధవారం రాత్రి యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐపీ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. దాడులలో మృతి చెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, సోహెల్ పటేల్, యూత్ కాంగ్రెస్ ఝరాసంగం మండల అధ్యక్షుడు రఘు, మొగుడంపల్లి, నాల్కల్ మండలాల ఉపాధ్యక్షులు విష్ణు భాస్కర్, జీవన్ రెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, రామ్, అతిక్, ప్రేమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# 29న వికలాంగుల చట్టాల అమలు అనుభవాలు అనే అంశంపై రాష్ట్ర సదస్సు

(హైదరాబాద్ ా
అంతర్జాతీయ అటిజం అవేరేనెస్ దినోత్సవం సందర్భంగా, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, వికలాంగుల వాయిస్ మాస పత్రిక ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల చట్టాల అమలు – అనుభవాలు అనే అంశం పై రాష్ట్ర సదస్సు ఏప్రిల్ 29న నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర సదస్సు పోస్టర్ ను బుధవారం చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూలి వికలాంగులు పోరాడి సాధించుకున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు.చట్టాల అమలును పర్యవేక్షణ చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు వికలాంగులకు అందుబాటులోకి రాలేదని, తీవ్రవైకల్యం కలిగిన వారికి ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలనే సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ అమల్లోకి వచ్చిన మానసిక వికలాంగులకు భరోసా కల్పించడం లేదన్నారు.మానసిక వికలాంగుల సంరక్షణ ప్రభుత్వాల బాధ్యత అని చట్టంలో ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.1999 నేషనల్ ట్రస్టో అటిజం, సెరిబ్రాల్ పాల్సి,బుద్దిమంధ్యత, బహుళవైకల్యం కలిగిన వికలాంగుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్న అమలు కావడం లేదన్నారు.ఐక్యరాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.వికలాంగుల చట్టాల అమలుపై జరుగుతున్న రాష్ట్ర సదస్సుకు వికలాంగులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి శశికల, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

